

# ఒప్పందాలు

## Memorandum of Understanding

### భారత్ - పోర్చుగల్ మధ్య 11 ఒప్పందాలు

మూడు దేశాల(పోర్చుగల్, అమెరికా, నెదర్లాండ్స్ పర్యటనలో భాగంగా 2017 జూన్ 24న పోర్చుగల్ చేరుకున్న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ. ఆ దేశ ప్రధాని ఆంటోనియో కోస్టాతో అంతరిక్షం, పర్యావరణంతో పాటుగా ఉగ్రవాద వ్యతిరేక అంశాలపై విస్తృతతంగా చర్చలు జరిపారు. అనంతరం శాస్త్ర, సాంకేతిక రంగంలో పరిశోధనలు జరిపేందుకు 4 మిలియన్ యూరోల (దాదాపు రూ.28.8 కోట్లు)తో సంయుక్త నిధిని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతో పాటుగా ఇరుదేశాల మధ్య 11 ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ఐరాసలో భారత శాశ్వత సభ్యత్వానికి సంపూర్ణ మద్దతుంటుందని ఆంటోనియో వెల్లడించారు.

### భారత్ - నెదర్లాండ్స్ మధ్య 3 ఒప్పందాలు

అమెరికా పర్యటన తర్వాత జూన్ 27న ఐరోపా దేశం నెదర్లాండ్స్ చేరుకున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ. ఆ దేశ ప్రధాని మార్క్ రూట్‌తో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా సామాజిక భద్రత, నీటి సహకారం, సంస్కృతీ సహకారాలకు సంబంధించిన 3 అవగాహనా ఒప్పందాలపైఇరువురు సంతకాలు చేశారు. భారత్‌కు క్షిపణి సాంకేతిక నియంత్రణ వ్యవస్థ(ఎంటీసీఆర్)లో సభ్యత్వం దక్కడంలో మద్దతు ఇచ్చినందుకు నెదర్లాండ్సుకు మోడీ కృతజ్ఞతలు తెలిపారు. తర్వాత మోడీ డచ్ కంపెనీల సీఈవోలతో సమావేశమై తమ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో భారత్‌లో వ్యాపారం చేయడం సులభమైందన్నారు. భారత్‌లో వాణిజ్య ప్రమాణాలు ప్రపంచ దేశాలతో సమానంగా ఉన్నాయన్నారు.

### సొరియాసిస్ ఔషధ తయారీకి సన్ ఫార్మా, శామ్‌సంగ్ బయోలాజిక్స్ ఒప్పందం

సొరియాసిస్ చికిత్సలో వినియోగించే ఔషధాల తయారీ కోసం సన్ ఫార్మా దక్షిణ కొరియాకు చెందిన శామ్‌సంగ్ బయోలాజిక్స్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. దీని విలువ 55.50 మిలియన్ డాలర్లు (సుమారు రూ.360 కోట్లు). ఇందులో భాగంగా సన్ ఫార్మా అభివృద్ధి చేస్తున్న టిల్‌డ్రా కిజుమాబ్ ఔషధాన్ని శామ్‌సంగ్ బయోలాజిక్స్ తయారు చేస్తుంది.

### అణ్వస్త్ర నిషేధం ఒడంబడికకు ఆమోదం

అణ్వాయుధాలు సృష్టించే దారుణ మారణహోమాన్ని ప్రపంచం తెలుసుకున్న 70 ఏళ్ల తర్వాత వాటిని నిషేధించే లక్ష్యంతో ఒక అంతర్జాతీయ ఒడంబడిక కుదిరింది. అణ్వాయుధాల అభివృద్ధి, నిల్వ, వాటిని ప్రయోగిస్తామని బెదిరించడంపై ఈ ఒడంబడిక నిషేధాన్ని విధిస్తోంది. ఐక్యరాజ్యసమితిలో 2017 జులై 7న 122 దేశాలు ఈ ఒప్పందాన్ని ఆమోదించాయి. అణ్వస్త్రాలున్న దేశాలు ఈ ఒడంబడిక అవాస్తవికమని కొట్టిపడేసినా..ఆశావహ దేశాలు మాత్రం అణ్వస్త్రరహిత ప్రపంచానికి తొలి బీజం పడిందని హర్షం వ్యక్తం చేశాయి. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, ఇతర అణ్వాయుధ శక్తులు వ్యతిరేకించి, చర్చలను బహిష్కరించినప్పటికీ ఒప్పందం కుదిరింది. ఓటింగ్‌లో ఒడంబడికకు 122 దేశాలు అనుకూలంగా ఓటు వేయగా నాటోలో సభ్యత్వం ఉన్న నెదర్లాండ్స్ వ్యతిరేకంగా ఓటు వేసింది. సింగపూర్ గైర్హాజరయింది. అణ్వాయుధాలున్న అమెరికా, రష్యా, బ్రిటన్, చైనా, ఫ్రాన్స్, భారత్, పాకిస్థాన్, ఉత్తర కొరియా, ఇజ్రాయెల్ చర్చల్లో కాని, ఓటింగ్‌లో కానీ పాల్గొనలేదు. 1945లో అణ్వాయుధ దాడిలో తీవ్రంగా నష్టపోయిన జపాన్ ఇతర నాటో దేశాలతో పాటే చర్చలను బహిష్కరించింది. అణుదాడి జరగకుండా తమవద్ద ఉన్న అణ్వస్త్రాలు నిరోధకంగా పని చేస్తాయని అణ్వాయుధాలున్న దేశాలు వాదిస్తున్నాయి. అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందానికి కట్టుబడి ఉంటామని అణ్వస్త్రాలున్న పలు దేశాలు స్పష్టం చేస్తున్నాయి.

### ఇంటర్-అమెరికన్ఇన్వెస్ట్‌మెంట్‌కార్పోరేషన్‌తోయాక్సిస్‌బ్యాంక్ఒప్పందం

లాటిన్ అమెరికన్ మరియు కరేబియన్‌లో వాణిజ్యాన్ని సులభతరం చేసేందుకు యాక్సిస్ బ్యాంక్ ఇంటర్-అమెరికన్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పోరేషన్(IIC)తో ఒప్పందం చేసుకుంది. ట్రేడ్ ఫైనాన్స్ ఫెసిలిటేషన్ ప్రోగ్రాం భాగంగా ఒప్పందం చేసుకున్న మొట్టమొదటి భారతీయ బ్యాంకు యాక్సిస్ బ్యాంకు.

IIC-Inter-American Investment Corporation